మనసా నువ్వు ఎటు పోదువె
శ్రీ సద్గురు నాన్న నామమును వీడి
నిత్యానుగ్రహమును స్వీకరింపకుండ
జీవితపరమావధిని పొందకుండ

మనసా ॥

ఉరసా శిరసా దృష్ట్వా
సద్గురు నాన్ననే యదలో నిలిపి
మధురమైన గానరసం
పానమునె చేయువేళ

మనసా ॥

చిత్తశాంతికీ.. నిత్యశాంతికీ..
సద్గురు నామమే ఔషధమని
చిత్తముపై మనసు మాపి
సద్గురునె కొలుచుచుండ

మనసా ॥

జరామరణ వర్జితమౌ
జన్నారు రమణుని లోగిలిలో
జన్మ సార్థకత నొందగ
జీవనమునె చేయుచుండ

మనసా ॥